# కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలి

- అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్



కరపత్రాలు విడుదల చేస్తున్న అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి, డిసెంబర్ 8: జీవితంలో కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యగా ఎదుర్కొని ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు.ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ రూపొందించిన కరపత్రాలను సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలన్నారు. తనకు ఎవరూ లేరనే అగాథాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే వారు బయట పడతారని తెలిపారు. పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 18 మందిని కాపాడిన సంస్థ ప్రతినిధులను అదనపు కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, బూర ధనుంజయ్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక

మంథని, డిసెంబర్ 8: మంథనికి చెందిన షోటోకాన్ కరాటే విద్యార్థి బేర ఆదిత్య తేజ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌స్ట్రక్టర్ కొండ్ర నాగరాజు శుక్రవారం తెలిపారు. నల్గొండ జిల్లా ఇండోర్ స్టేడియంలో ఎస్‌జీఎఫ్ఐ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 5, 6, 7 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఆదిత్య తేజ బంగారు పతకం సాధించాడు. న్యూ ఢిల్లీలో ఈ నెల 14 నుంచి 19 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. నల్గొండ కలెక్టర్ ఆర్వీ కర్ణన్, జేకేఏ సౌత్ జోన్ ఇన్‌చార్జి రాపోలు సుదర్శన్, షోటోఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, ఇన్‌స్ట్రక్టర్ కొండ్ర నాగరాజు అభినందించారు.


జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఆదిత్య తేజ

# పని ప్రదేశాల్లో మహిళలను వేధిస్తే చర్యలు

గోదావరిఖని, డిసెంబర్ 8: పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధిస్తే చర్యలు తపపవని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టంపై జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. కార్యాలయాల్లో మహిళలను లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించడానికి 2013 డిసెంబర్ 9న చట్టం అమలులోకి వచ్చిందన్నారు. లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాలను ఈ శాసనం పాటిస్తుందన్నారు. లైంగిక వేధింపులను నివారించడం, ఫిర్యాదులకు న్యాయం చేసి వారి బాధ పోగొట్టడం ఇందులో భాగమన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 14,15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమానత్వాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. కార్యాలయాల్లో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా లైంగిక వేధింపులకు గురిచేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు రామ్మోహన్, లక్ష్మీనారాయణ, శ్రావణ్‌కుమార్, అఫ్రీన్ సుల్తానా, రత్నమాల, శశికళ, ఉద్యోగులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్జీ-1 జీఎం శ్రీనివాస్

## 13న జాబ్ మేళా

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 8 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 13న ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐటీఐలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల లోపు నిరుద్యోగులు హైదరాబాద్‌లోని అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్టు, ట్రైనీ ఫార్మాసిస్టు, ఫార్మసీ ట్రైనీ, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్,ట్రైనీ అసోసియేట్, ప్రొడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాలకు డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, డిగ్రీ, బీబీఎం, ఇంటర్, పదో తరగతి చదవిన వారు అర్హులని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో, పూర్తి సమాచారంతో జాబ్‌మేళాకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఎంపికైన వారికి ఉద్యోగ స్థాయిని బట్టి వేతనం ఉంటుందని వివరించారు. వివరాలకు 89853 36947, 9502642441లలో సంప్రదించాలని సూచించారు.

## తలనీలాల పోగుకు వేలం

ఓదెల, డిసెంబర్ 8: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో తలనీలాలు పోగు చేసుకునేందుకు ఈ నెల15న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1జనవరి 2024 నుంచి డిసెంబర్ 31 వరకు ఆలయంలో తలనీలాలను పోగు చేసుకునేందుకు వేలం వేయనున్నట్లు వివరించారు. ఆసక్తి గల వారు ఈ నెల 15న ఉదయం 11గంటల లోపు ఈవో సమక్షంలో టెండర్ బాక్స్ వేయాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, డిసెంబర్8: రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు–2023 కోసం ఈనెల 10లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకో వాలని జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ చూపిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వారు, సంస్థలు, అర్హులైన దివ్యాంగ వ్యక్తులు, దివ్యాంగుల కోసం పనిచేసే సంస్థలు ఆన్‌లైన్ wdsc.telangana.gov.in ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారికి అవార్డు అందించనున్నట్లు పేర్కొన్నా రు. వివరాలకు 9440852495లో సంప్రదించాలని సూచించారు.

## ఈ-కేవైసీ చేయించుకోవాలి

ఓదెల, డిసెంబర్ 8: భారత్ గ్యాస్ వినియోగదారులు ఈ –కేవైసీ చేయించుకోవాలని స్థానిక సత్యనారాయణ భారత్ గ్యాస్ ఏజన్సీ డిస్ట్రిబ్యూటర్ క్యాతం సత్యనారాయణ కోరారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఆదేశాల మేరకు స్థానిక ఏజెన్సీలో గ్యాస్ వినియోగ దారులు ఈ–కేవైసీ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు ఆధార్ కార్డు, గ్యాస్ బుక్ తీసుకొని వచ్చి వేలి ముద్రలతో క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. గ్యాస్ బుక్ చేసుకునే వినియోగదారులు సెల్ 77150 12345, 7718012345లలో ఆన్‌లైన్ ద్వారా 24గంటలు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు కార్యాలయ సమయంలో సెల్ నంబర్ 9652373791లో సంప్రదించాలని కోరారు.


స్వీట్లు తినిపించుకుంటున్న ఉద్యోగులు

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్
- కొత్త ప్రభుత్వానికి స్వాగతం పలికిన ఉద్యోగులు

పెద్దపల్లి, డిసెంబర్8: రాష్ట్రంలో ఏర్పాటైన నూతన ప్రభుత్వానికి టీఎన్జీవోల తరుపున సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డితో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ప్రభుత్వానికి స్వాగతం పలుకుతూ కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం ఉద్యోగులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు, డీఏలు విడుదల చేసి, ఈహెచ్‌ఎస్ తక్షణమే అమలుచేయాలని విన్నవించారు. మంచి పీఆర్సీ ఇచ్చి ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. టీఎన్జీవో ఎప్పుడూ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తుందన్నారు.ఉద్యోగులు మరింత కష్టపడి పనిచేస్తూ పథకాలను ప్రజలకు మరింత చేరువకావడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేనేని సందీప్ రావు , సహ అధ్యక్షుడు నూగూరి సుధీర్, కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్లు కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, రూరల్ అధ్యక్షుడు ఆకుల సురేశ్, కార్యదర్శి అంజి, సుల్తానాబాద్ అధ్యక్షుడు పిస్క సత్యనారాయణ, ఏఈవో సంఘం అధ్యక్షుడు మహేందర్, రాజేందర్, రాజు కుమార్, శ్రీకాంత్, రాజారత్నం, ప్రేమ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, డిసెంబర్ 8: పట్టణంలోని రంగంపల్లి, గుండమ్మ కట్ట(పెద్దపల్లి టౌన్) సబ్‌స్టేషన్ల పరిధిలో 33/11 కేవీ విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలివేయనున్నట్లు ఎన్‌పీడీసీఎల్ పెద్దపల్లి సహాయక డివిజనల్ ఇంజినీర్( ఆపరేషన్) ఎం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి టౌన్(పెద్దపల్లి, రంగంపల్లి, చందపల్లి)తో పాటు , నిట్టూర్, నిమ్మనపల్లి, పెద్దబొంకూర్, పెద్దకల్వలలో శనివారం ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

**ధర్మారం మండలంలో..**

ధర్మారం,డిసెంబర్8: మండలంలో శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ధర్మారం, మల్లాపూర్, కొత్తూర్ సబ్ స్టేషన్ల ఏఈలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. రచ్చపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

**కమాన్‌పూర్ మండలంలో..**

కమాన్‌పూర్, డిసెంబర్ 8: కమాన్‌పూర్, రొంపికుంట సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్ కో ఏఈ రాజేంద్రకుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్లలో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వవినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR**
**A.R.B. NO. 806 of 2022**

**Between:-**
**HARSHAMITRA CHIT FUND PVT. LTD.,**
H.No. 21-2-47/B/1 & 2, Opp: Gandhi Junior College, 1st Floor, Markandeya Colony, Godavarikhani, Represented by its Foreman, Sri B. Sadanandam S/o Mallaiah, Age (45) Years, Foreman of above Chit Fund...
AND **...Disputant**
**SHIVAPARVATHI ENTERPRISES PILLI SHEKAR & Others**
**3. KAMPELLI MALLESH,** S/o. ELLAIAH, Age: (57) years, Occ: Electrician, GDK-7, LEP, RG-I Area, R/o. H.No. 18-5-301, Thilak Nagar, Godavarikhani, Dist: Peddapalli (T.S) **...Opponents**

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **11 DEC 2023** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR**
**A.R.B. NO. 789 of 2022**

**Between:-**
**HARSHAMITRA CHIT FUND PVT. LTD.,**
H.No. 21-2-47/B/1 & 2, Opp: Gandhi Junior College, 1st Floor, Markandeya Colony, Godavarikhani, Represented by its Foreman, Sri B. Sadanandam S/o Mallaiah, Age (45) Years, Foreman of above Chit Fund...
AND **...Disputant**
**CHANDRASHEKAR & Others**
**4. Panga Sammaiah,** S/o. Kanakaiah, Age: (57) years, General Mazdoor, Csp-Gdk, RG-1 Area, O/o. The SCCLtd., R/o. H.No. 7-5-179, Bapujinagar, Godavarikhani, Dist: Peddapalli (T.S) **...Opponents**

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **11 DEC 2023** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR**
**A.R.B. NO. 789 of 2022**

**Between:-**
**HARSHAMITRA CHIT FUND PVT. LTD.,**
H.No. 21-2-47/B/1 & 2, Opp: Gandhi Junior College, 1st Floor, Markandeya Colony, Godavarikhani, Represented by its Foreman, Sri B. Sadanandam S/o Mallaiah, Age (45) Years, Foreman of above Chit Fund...
AND **...Disputant**
**G. SHANKAR & Others**
**1. G. SHANKAR,** S/o. RAJAM, Age: (40) yrs, Occ: Business, R/o. 15-3-300/2, Jawahar Nagar, Godavarikhani, Dist: Peddapalli (T.S)
**2. VADLAKONDA RAJESH,** S/o. NARAYANA, Age: (49) years, Occ: General Mazdoor, Gdk, OC-III, RG-1 Area, O/o. The SCC Ltd., R/o. Q.No. T1-278, 8 inc line Colony, Godavarikhani, Dist: Peddapalli (T.S)
**3. G. KUMARA SWAMY,** S/o. RAJAM, Age: (48) yrs, Occ: Security Guard, S & PC Manugur Area, R/o. H.No. 15-3-300, Jawahar Nagar, Godavarikhani, Dist: Peddapalli (T.S) **...Opponents**

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **11 DEC 2023** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTERAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR**